క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన బాలల హక్కుల కమిషన్ చైర్మన్



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న అప్పారావు

ఏలూరు(మెట్రో) : జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌ను రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ కేశలి అప్పారావు మర్యాదపూర్వకంగా కలిశారు. అప్పారావు బాలల హక్కుల పరిరక్షణ ప్రాంతీయ స్థాయి కన్వర్జెన్స్ సమావేశంలో పాల్గొనేందుకు శుక్రవారం ఏలూరు వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

నేడు మాదిగ భవన్ ప్రారంభం


భవన్ వివరాలను వెల్లడిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మాదిగ భవన్‌ను మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ఆళ్ల నాని చేతుల మీదుగా శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నట్టు నిర్మాణ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మున్నుల జాన్ గురునాథ్, పొలిమేర హరికృష్ణ తెలిపారు. స్థానిక 49వ డివిజన్ జంగారెడ్డిగూడెం రోడ్డులో నిర్మించిన భవన్ ప్రాంగణంలో శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడారు. మూడున్నర దశాబ్దాలుగా మాదిగ కుటుంబాలలో వివాహాలు, ఇతర ఫంక్షన్ల నిర్వహణకు అనేక ఇబ్బందులు పడుతున్నట్టు చెప్పారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే నాని కమ్యూనిటీ హాలుకు స్థలంతో పాటు ఎంపీ, ఎమ్మెల్యే నిధులు ఇచ్చి నిర్మాణాన్ని పూర్తి చేయించారని వివరించారు. భవిష్యత్తులో ఈ భవన్‌ను పేద విద్యార్థులకు స్టడీ సర్కిల్‌గా, సమావేశాలకు ఫంక్షన్లకు ఉపయోగిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానికి మాదిగల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాదిగలు, డప్పు కళాకారులు, చర్మకారులు, నాయకులు తరలి రావాలని కోరారు.

కవ్వగుంటలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

పెదవేగి : జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని కవ్వగుంటలో శుక్రవారం నిర్వహించారు. ఈ ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో వైద్య నిపుణులు వివిధ వ్యాధులకు సంబంధించి వైద్యం అందించడంతోపాటు, మందులు అందించారు. కంటి చూపునకు సంబంధించి ఎక్కువ మంది ఈ శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్లు మాధవి, మల్లికార్జున్, అపూర్వ, సాయి కృష్ణ, సీహెచ్‌ఓ రోజు మేరీ పాల్గొన్నారు.

ఏలూరులో అభివృద్ధి పనుల జాతర


ముస్లిం షాదీఖానా, రజక భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాని, చిత్రంలో మేయర్ నూర్జహాన్


26వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాని, చిత్రంలో మేయర్ నూర్జహాన్

- మూడు డివిజన్లల్లో రూ.2.90 కోట్లతో పనులు
- ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు నాని

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. శుక్రవారం ఏలూరు 46వ డివిజన్‌లో రూ.17 లక్షలతో నిర్మించిన రజక భవనాన్ని, రూ.10 లక్షలతో నిర్మించిన ముస్లిం షాదీఖానా భవనాన్ని ఎమ్మెల్యే నాని, మేయర్ నూర్జహాన్ చేతులు మీదుగా ప్రారంభించారు. రూ.78 లక్షలతో 5 సీసీ డ్రెయిన్లు, 5 సీసీ రోడ్ల నిర్మాణానికి, 27వ డివిజన్‌లో రూ.87 లక్షలతో 11 సీసీ రోడ్లు, 7 డ్రెయిన్లు, 26వ డివిజన్‌లో రూ.98 లక్షల నిధులతో 10 సీసీ రోడ్లు, 10 సీసీ డ్రెయిన్లు, ప్రజలకు తాగునీటి సరఫరా పైపులైన్ ఏర్పాటుకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, పార్టీ జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, కార్పొరేటర్లు ఆయేషా సుల్తానా, బత్తిన విజయ్‌కుమార్, అద్దంకి హరిబాబు, మైనార్టీ సెల్ నాయకులు షేక్ రియాజ్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు రాజా అహ్మద్, వైఎస్సార్ సీపీ నాయకులు ఎండీ ఖైసర్, ప్రత్తిపాటి రామకృష్ణ, ఎల్ సుభాష్, ఆచంట వెంకటేశ్వరరావు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



కొత్త బస్టాండ్ సమీపంలో వాహన తనిఖీ చేస్తున్న సీఐ వెంకటేశ్వరరావు

ఏలూరు టౌన్: వాహనదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే సహించబోమని త్రీటౌన్ సీఐ జి.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. శుక్రవారం ఏలూరు కొత్తబస్టాండ్, తదితర ప్రాంతాల్లో వాహన తనిఖీలు నిర్వహించారు. సరైన ధ్రువీకరణపత్రాలు లేని వాహనదారులకు చలానాలు విధించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా రోడ్లపై వాహనాలు నిలిపినా కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు. నగరంలో ప్రజలు తమ వాహనాలకు రిజిస్ట్రేషన్లు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. మైనర్లకు వాహనాల ఇవ్వడం నేరమన్నారు. కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో రథసప్తమి పూజలు


సూర్యాలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే నాని


పాండురంగస్వామి ఆలయంలో పూజలు అందుకున్న సూర్యనారాయణ స్వామి

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : రథసప్తమి పర్వదినం సందర్భంగా ఏలూరు నగరంలోని పలు ఆలయాల్లో శుక్రవారం విశేష పూజలు చేశారు. పవర్‌పేటలోని సూర్య ఆలయంలో నిర్వహించిన పూజలు, అభిషేకాల్లో ఎమ్మెల్యే ఆళ్ల నాని పాల్గొన్నారు. నానికి ఆలయ ప్రతినిధులు ప్రసాదం అందజేశారు. నాని వెంట నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు. పాత బస్టాండు వద్ద పాండురంగ స్వామి ఆలయంలో ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, కంకణధారణ, మహాసౌర యంత్ర అనుష్టాన పూజలు చేశారు. అనంతరం సూర్యనమస్కారాలు నిర్వహించి అరుణ పారాయణ, జిల్లేడు సమిధలు, గోధుమలతో సూర్య హోమం నిర్వహించారు. జిల్లేడు పుష్పాలతో సహస్రనామార్చన, మహిళలచే సామూహికంగా పాలు పొంగించి నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ స్వామి వారికి విశేష అలంకరణ చేశారు. అర్చకులు దండిభొట్ల కనకసుందర శర్మ విశేష పూజలు చేయగా, కార్యనిర్వహణాధికారి సీహెచ్ చిన నాగేశ్వరరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

స్వచ్ఛంద సేవలు అభినందనీయం


మానవత సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఏలూరు(మెట్రో): సేవే పరమావధిగా పనిచేస్తోన్న స్వచ్ఛంద సంస్థలు అభినందనీయులని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో శుక్రవారం మానవత సంస్థ తలసీమియా బాధితులు 30 మంది ఉపయోగార్థం ల్యూకో సైట్ ఫిల్టర్ బ్యాగ్‌ల నిమిత్తం రూ.25 వేలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ సాటి మనుషులకు సేవలందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకురావడం అభినందనీయమన్నారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులలో అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. రూ.25 వేలు విరాళం అందించిన మానవత ఏలూరు యూనిట్ డైరెక్టర్ దీపక్, నెక్స్ జెన్ సంస్థ ఎండీ అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యంను కలెక్టర్ అభినందించారు. మానవత సంస్థ ద్వారా అందిస్తున్న సేవలను అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో మానవత సభ్యులు ఆలపాటి నాగేశ్వరరావు, దేవినేని భాస్కరరావు, అడుసుమిల్లి నిర్మల, పీడీ రత్నాకరరావు, మేతర అజయ్ బాబు, అల్లూరి మోహిని తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులపై నిఘా


గన్‌బజార్ సెంటర్‌లో ఫుట్ పెట్రోలింగ్ చేస్తున్న సీఐ

ఏలూరు టౌన్: ఏలూరు టూటౌన్ ప్రాంతంలో అసాంఘిక శక్తులపై మరింత నిఘా పెంచామని సీఐ ఎం.ప్రభాకర్ అన్నారు. ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు డీఎస్పీ ఈ.శ్రీనివాసులు పర్యవేక్షణలో శుక్రవారం ఏలూరు టూటౌన్ పోలీసు అధికారులు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా నిత్యం పర్యవేక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. సమస్యాత్మక ప్రాంతమైన గన్‌బజార్ ప్రాంతంలో ఫుట్ పెట్రోలింగ్ చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటింగ్ సమయంలో ఓటర్లకు సదుపాయాలు, భద్రత పరిస్థితులను సీఐ ప్రభాకర్ పరిశీలించారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు శాంతియుతమైన వాతావరణం ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. రౌడీషీటర్లు, నేరాలకు పాల్పడే వారి పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేరాలకు పాల్పడితే సహించేదిలేదని, కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. ఎస్సైలు సాదిక్, రవితేజ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వైఎస్సార్ సీపీ ఏలూరు నగర కమిటీలు ఇవే

ఏలూరు టౌన్: వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ ఏలూరు నగర, అనుబంధ విభాగాల కమిటీలను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

ఏలూరు నగర కమిటీ : అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సిరిగిబత్తిన రాము, ఎండీ ఖైసర్, కొలికిపాముల తిరుపతిరావు, పిట్టా ధనుంజయ్. ప్రధాన కార్యదర్శులు తుమ్మలపాటి రామేశ్వర శర్మ, వితల చంద్రశేఖర్, రెడ్డి ధనుంజయ్, కొండపల్లి పరమేశ్వరరావు, యాండ్ర సుబ్బారావు, కిలారపు బుజ్జి, ఇరుదల రవిబాబు, తిప్పాని రామ్మోహనరావు. సెక్రటరీలు కొమ్మర్తి వేణుగోపాల్, బుద్దాల రాము, దిరిశాల సూర్యం, జల్లా హరికృష్ణ, తాడికొండ శివప్రసాద్, రేఖపల్లి లక్ష్మీనారాయణ, చింతలపూడి సత్యనారాయణ, జోగా జొన్నప్ప, గవ్వా సత్యనారాయణ, పునుకొల్లు పార్థసారధి, తలారి రాము, షేక్ రిజ్వాన్, కోలా భాస్కరరావు, అట్టాడ రామకృష్ణ, కోశాధికారి గుడివాడ రామచంద్రకిషోర్. ఈసీ సభ్యులు జంపన నాగు, మేరుగు సత్యనారాయణ, వర్రె శ్రీనివాస్, గంటా జోగిరాజు, చప్పిడి శ్రీనివాస్, బొగడి ప్రభాకర్, ఓలిపల్లి సాయి, మండపాటి కిషోర్, సాయిపురెడ్డి సత్యనారాయణ, రాయి నాని, మోర్త గణేష్, కోనే సాయిశ్రీనివాస్, దాకారపు రవి, కుంజర్ల రమేష్, సముద్రాల కృష్ణ, పంది రమేష్, పరసా కోటేశ్వరరావు, పగడాల శివ నాగేశ్వరరావు, వేమండ్రి రత్నకుమార్, బొట్లా రామకృష్ణ, మామిళ్ళ రాఘవేంద్రరావు, దాడి సూరిబాబు, చెక్కా సత్యనారాయణ, సాగా శ్రీనివాస్, ముప్పన భాస్కర్, ఎక్కల నాని, యదలాడ ఉమా మహేశ్వరరావు, సామంతుల ప్రకాష్, కూర్మా రాజు, కొవ్వాడ దుర్గారావు, మహ్మద్ అమీర్ జానీ, అలజింగి నాగరాజు, ఆమోస్, గుత్తుల బాల త్రిపుర సుందరి, కోరం సావిత్రి, సరిక దుర్గ, శెట్టి కళావతి, సుంకర దుర్గా సూరిబాబు, ఆరేపల్లి సత్తిబాబు, చిలకపాటి రుషికేష్, కొయ్యా సత్తిబాబు, దారపు తేజ, జిజ్జువరపు రమేష్, పాము సామ్యూల్, ఇనుపనూరి జగదీష్, గూడూరి ప్రసాద్, అన్నపనేని రవి, మదిరి ఫ్రాన్సిస్‌గ్జేవియర్, ఉచ్చుల సన్నీ చైతన్య, భీమవరపు సురేష్, తోలేటి శ్రీనివాస్, తోట శివ, కిలాడి దుర్గారావు, ఈదుపల్లి పవన్, అర్జి నాగేశ్వరరావు, జనపరెడ్డి కృష్ణ, నున్నా కిషోర్, సామంతుల లక్ష్మణరావు, ఎండీ అస్లామ్, మద్దాలి భాస్కర్.

నగర యువజన విభాగ కమిటీ : అధ్యక్షులు నిడుకొండ నరేంద్రబాబు, ఉపాధ్యక్షులు రాయుడు సంపత్‌కుమార్, పట్నాల నాగ విజయ్‌కుమార్. ప్రధాన కార్యదర్శులు చలువాది పవన్‌కుమార్, ప్రత్తిపాటి విక్టర్‌బాబు, ఇరదల వినీత్, కంచెర్ల శ్రీనివాస్, పాత పెద్దిరాజు, జిజ్జువరపు వెంకటరత్నం. సెక్రటరీలు యార్లగడ్డ నాగుగౌడ్, బోకినాల సురేంద్ర, సాయుల క్రాంతికుమార్, పరిటాల వీరాస్వామి, ఉస్మాన్‌ఖాన్, నేలపాటి రోహిత్, కమ్మోజు ప్రవీణ్‌కుమార్, ఆదూరి సోమశేఖర్, షేక్ రఫీ, కుర్రెల్ల క్రాంతి కుమార్, పిల్లా సాయిదేవచంద్రనాయుడు, తల్లాబత్తుల దిలీప్ కుమార్, దొడ్డి వెంకట ప్రసాద్, జాయింట్ సెక్రటరీలు సంపంగి కిరణ్, బూరగ భరత్ కుమార్, బత్తుల రాంబాబు, షేక్ అన్సార్, సుంకర వాసు, ఎర్రా వెంకట సూర్యకిరణ్, ఎండీ నజీరుద్దీన్‌ఖాన్, వడ్డె బాబు సంజయ్, సిర్రా దేవేంద్ర, పామర్తి ప్రసాద్, అవుటుపల్లి సాహిత్, షేక్ అక్బర్.

నగర బీసీ విభాగ కమిటీ : అధ్యక్షులు లక్కోజు రాజగోపాలచారి, ఉపాధ్యక్షులు లావేటి రామాంజనేయులు, మాగంటి హేమసుందర్, ప్రధాన కార్యదర్శులు రంభా రాజా, పల్లాల ఆంజనేయులు, ఎస్‌కే సత్తార్, గేదెల సూర్యనారాయణ, కొల్లి నాగేశ్వరరావు, గొంతిన సూర్యకుమారి, సెక్రటరీలు యలమంచిలి శేషు, నేమాల సత్యనారాయణ, గొట్టాపు మోహన్, పుట్టి ఉదయ్‌కుమార్, దాలి ఉమ, కింజంగి రాజు, సైదు ఏడుకొండలు, కాళిదాసు దుర్గారావు, యలగ అన్నవరం, కూల హరిబాబు, కుంచాడ శ్రీను, పద్దా కరుణ, జాయింట్ సెక్రటరీలు కాగాని అచ్చిబాబు, దాసరి ప్రసాద్, అవుటుపల్లి సీతయ్య, కొల్లిపర భగవాన్, జంగా జొన్నప్ప, పల్లా రాంబాబు, ఎస్‌కే కరీమ్, సింగవరపు నారాయణ, పోతునూరి శ్రీదేవి, వేముల వెంకన్న, గద్ది అనురాధ, బంటుపల్లి అప్పలనాయుడు.

ఏలూరు నగర మహిళా విభాగం కమిటీ

అధ్యక్షులు నున్నా స్వాతి శ్రీదేవి, ఉపాధ్యక్షులు ఎస్‌కే రేష్మా, కంచుమర్తి తులసి, ప్రధాన కార్యదర్శులు కూనపురాజు తులసి, ధనాల శిరీష, బట్టు విజయలక్ష్మి, కురెళ్ళ రమాదేవి, చిలిని ఆంథోనమ్మ, వినుకొండ నిర్మల జ్యోతి, సెక్రటరీలు అల్లం రాధాకృష్ణకుమారి, అమీనా అన్సారీ, మీసాల రమణమ్మ, లక్కపోగు గీత, కొలిపర్ల జయశ్రీ, మారిశెట్టి పైడితల్లి, మాసాపు సత్యవాణి, గుజ్జల రోజా, పిల్లా రమణమ్మ, కొప్పుల నాగలక్ష్మి, సీరం సుధ, ఎండీ రుబీనాబేగం, కోలా లక్ష్మి, అబ్బదాసి పద్మ, జాయింట్ సెక్రటరీలు తలారి జ్యోతి, పతినవలస దుర్గ, చింతాడి జయమ్మ, తాళ్లూరి మణమ్మ, ఎస్‌కే ఫాతిమా, హంసల రాజేశ్వరి, యుద్ధం అనురాధ, మణిపూరి కుమారి, తెర్రి ఉష, తోట కృష్ణవేణి, బొట్ట కనకదుర్గ.

నగర మైనార్టీ విభాగం కమిటీ: అధ్యక్షులు రియాజ్ అలీఖాన్, ఉపాధ్యక్షులు అఖిల్ పాషా, షేక్ సబీర్, ప్రధాన కార్యదర్శులు రఫీఉల్లాఖాన్, ఎండీ ఇర్ఫాన్‌ఖాన్, షేక్ జావెద్, రఫీక్ అహ్మద్, ఎండీ జిక్రియా, ఎండీ అజ్గర్, సెక్రటరీలు ఎండీ ఖాసీం, అబ్దుల్ షానవాజ్, షేక్ కరీముల్లా, షేక్ సత్తార్, పి.హుస్సేన్‌ఖాన్, షేక్ రెహమాన్, ఎండీ హాఫీజుల్లా, షేక్ అక్బర్, ఎండీ అక్బర్, ఎండీ యుసఫ్‌బేగ్, మదరిఖాన్, షేక్ జిలానీ, సయ్యద్ మోబీన్, నూరుల్లా షరీఫ్, షేక్ మున్వార్, షేక్ జక్రిద్‌హుస్సేన్, ఎండీ అలీ, షేక్ షాహెన్‌షా, ఎండీ ఇమ్రాన్, రెహమాన్, ఎండీ షరీఫ్, మీరా షరీఫ్, ఎండీ అస్లామ్, ఎండీ భక్షు.

ఎస్సీ విభాగ కమిటీ : అధ్యక్షులు పొలిమేర రామదాసు, ఉపాధ్యక్షులు బండ్లమూడి సునీల్, మట్టా రాజు, ప్రధాన కార్యదర్శులు గంటా రాజేశ్వరరావు, పల్లా రమేష్, కందుల చిన్ని, ఈపిబర్ల మణి రాజు, సానాని రమణ, బంగారు కృష్ణ, సెక్రటరీలు బయ్యారపు వినయ్, కూర్మా రాజు, వీ.ప్రభాకర్, కొత్తపల్లి రాణి, రాయి విమలాదేవి, తాళ్ళూరి మరియరాణి, లంకాబత్తిన ఏసుపాదం, మణికొండ శ్రీను, రాచీటి మత్తయ్య, యజ్జల అప్పన్న, అయినేని ప్రతాప్‌సింగ్, కొణిజర్ల రమేష్, జాయింట్ సెక్రటరీలు నక్కా సూరిబాబు, మండా ప్రసాద్, కొత్తపల్లి బాబురావు, వై.రమణ, మత్తె కుమార్, పలివెల రవి, కాపుదాసి రవి, కాడేలు బుజ్జి, కొలుపూరి వెంకట్రావు, పొలిమేర రవి, మేరుగు ప్రేమ్‌కుమార్, దాసరి అరుణ్‌కుమార్.

ఎస్టీ విభాగ కమిటీ : అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు రాసపుర్త కృష్ణ, చిట్టిపోతుల శ్రీను, ప్రధాన కార్యదర్శులు దేవరకొండ సుబ్బారావు, కుత్తాడి కొండయ్య, చింతా దుర్గారెడ్డి, కే.మల్లేశ్వరరావు, కుచ్చెట్టి మల్లేశ్వరరావు, ఏలుబుడ్డి మధు, సెక్రటరీలు సాలా శ్రీను, ఉయ్యాల సుబ్బారావు, మేడా బుజ్జమ్మ, గెరక వెంకటేశ్వరరావు, పుత్తాడి వీర్రాజు, గెరక శ్రీను, కుచ్చెటి సుబ్బారావు, కందుల సురేష్, దేవరకొండ నాగేశ్వరరావు, కుత్తాడి వెంకటేష్, గేదెల శేఖర్, పుత్తాడి శివ, జాయింట్ సెక్రటరీలు భానోతు వెంకటేష్, పుత్తాడి దుర్గారావు, నాపలపల్లి రవికుమార్, పుత్తాడి గిరి, ఈ. తిరపతయ్య, ఈ.రాంబాబు, గొల్లపల్లి రమణ, గచ్చెర్ల మహేష్, కుత్తాడి రమేష్, ఎలుబుడి సామ్రాజ్యం, చిట్టిపోతుల వెంకటేష్, యరసాని రాటాలు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	20	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	34	చిక్కుడు కాయలు	56
వంకాయలు (కాంతులు)	40	చామదుంపలు	60
వంకాయలు (తెలుపు)	--	ములక్కాడలు	05-10
బెండకాయలు	40	కంద	54
పచ్చిమిర్చి	32	బీట్‌రూట్	36
కాకర కాయలు	40-50	కీరా దోస	30
బీరకాయలు	40	ఫ్రెంచ్‌బీన్స్	60
కాలీఫ్లవర్	25-30	అల్లం	120
క్యాబేజీ	24	కొత్తిమీర (కట్ట)	15
క్యారెట్	30-36	పాలకూర	10
దొండకాయలు	38	చుక్కకూర	10
బంగాళదుంపలు	24	తోటకూర	10
ఉల్లిపాయలు	20-24	గోంగూర	08
గోరుచిక్కుడు	30	పుదీనా	05
దోసకాయలు	26-30	బఠాణి	--
ఆనబకాయ (1)	20-25	క్యాప్సికమ్	70
పొట్లకాయ(1)	15-20	చిలకదదుంప	28

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	34
ఏలూరు -బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	31
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.30	34
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	16.00	--
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	20

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	11
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	08
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	27
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	21
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	21.00	4804	24
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	14
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34

ఓటు హక్కు విధిగా వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ గిరిబాబు

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : స్వీప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియకు ఆధారమైన ఎన్నికల్లో భాగస్వాములు కావడానికి, ఓటుహక్కు పొందడం, వినియోగం వంటి అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ గుత్తా గిరిబాబు మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటున్న ప్రతి ఒక్కరూ ఆ హక్కును వినియోగించుకోవాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ ఎల్ విద్యాసాగర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించారు. అధ్యాపకులు కె.అజయ్ కుమార్, సీహెచ్ ఉదయలక్ష్మి, వి.వెంకటరావు, ఎం విజయకుమార్, టీవీఎస్ పద్మావతి, ఎస్ పరమేశ, ఎం రాంబాబు పాల్గొన్నారు.

కొవ్వలిలో దీవెన పండుగ

దెందులూరు: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని మన్నా చర్చి ఫాస్టర్ రెవరెండ్ జ్యోతి రాజు అన్నారు. కొవ్వలి బేతేలు ప్రార్థన మందిర వార్షికోత్సవ వేడుకలు, దీవెనల పండుగలో ముఖ్య అతిథిగా జ్యోతిరాజు విచ్చేశారు. ఏసుక్రీస్తు బోధనలు నిరంతరం అనుసరిస్తూ దేవునికి అనుకూలంగా జీవించాలన్నారు. ప్రేమ, సేవ, శాంతితో జీవిస్తూ ప్రతి మనిషి ఎంచుకున్న లక్ష్యాలను అధిగమించాలన్నారు. దేవుని సేవ, ప్రేమతోనే ప్రతి మనిషి జీవితం సార్థకమవుతుందన్నారు. బేతేలు చర్చి ఫాస్టర్ విలియమ్స్, సంఘస్తులు జ్యోతిరాజును సత్కరించి జ్ఞాపికను అందజేశారు. దీవెనల పండుగలకు అధిక సంఖ్యలో విశ్వాసులు హాజరయ్యారు.

కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన


కార్మిక, రైతు సంఘాల మానవహారం

ఏలూరు (టూటౌన్) : కేంద్రంలో మోదీ ప్రభుత్వం అవలంబిస్తోన్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా ఏలూరులో శుక్రవారం భారీ ప్రదర్శన చేశారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో జూట్‌మిల్ సెంటర్ నుంచి పాత బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. పాతబస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో చేపట్టారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని, పంటలకు మద్దతు ధర ఇవ్వాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పొడిగించాలని నినదించారు. ఈ సందర్భంగా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్, ఇఫ్టూ ప్రధాన కార్యదర్శి బద్దా వెంకటరావు, ఏఐటీయూసీ అధ్యక్షుడు ఆర్ శ్రీనివాస డాంగేలు మాట్లాడారు. అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ల కోసం పనిచేస్తోన్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు ఎ.రవి, మన్నవ కృష్ణ చైతన్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజనాల రామోహనరావులు మాట్లాడుతూ ఢిల్లీలో రైతాంగం చేస్తున్న పోరాటంపై బీజేపీ ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించడం అన్యాయమన్నారు. తక్షణమే రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కె.కృష్ణమాచార్యులు, పుప్పాల కన్నబాబు, ఎ.అప్పలరాజు, భజంత్రీ శ్రీనివాసరావు, కడుపు కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.